


# అపోహ

యస్.వి.లక్ష్మి

"మళ్ళీ నిన్న గోడలమీద నానాఖండాలం రాశారు నాన్నా" అంటూ రేడియో వింటూన్న మా నాన్న దగ్గరకు పోయాను.

మా నాన్న నా మాటలు వినిపించుకో లేదు. ఆ రేడియోలో ఎవరో తెలుగులో ఏదో కావ్యాన్ని గురించి మాట్లాడుతున్నారు. అ సమానం దగ్గుతూ ఆ ప్రసంగం చెయ్యక పోతే యేమనిపించింది. ఆ దగ్గులో ఆయన మాటలు వినిపించక పోయినా మా నాన్న అతి శ్రద్ధగా వింటున్నాడు పాపం.

"విన్నావా నాన్నా, మళ్ళీ నిన్న కాలేజీ గోడ మీద ఏమిటేమిటో రాశారు."

"అంటే"

"అంటే ఏమిటి. కాలేజీకి పోవడం అంటే నానా అవమానంగా ఉంది నాన్నా, రోజూ ఏవోటి రాస్తూంటారు ఎవరో ఆడపిల్ల మీద."

"రాస్తే రాశారు లేవమ్మా. వాళ్ళ చేతులే నెప్పెడుతాయి రాసిరాసి."

"అదేమిటి నాన్నా. ముఖం పైకెత్తుకుని కాలేజీలో ఎలా తిరగడం?"

"అల్లా సిగ్గుపడుతూం టేనూ, కోపం తెచ్చుకుంటేనూ మరీమరీ రాస్తారు వాళ్ళు."

"అయితే ఏం చెయ్యమన్నావు?"

"ఏమీ చెయ్యొద్దు. మాట్లాడకుండా టైమ్ టేబిల్ ప్రకారం పుస్తకాలు తీసుకొని, క్లాసుకుపోయి సాయంత్రం గంటకొట్టగానే యింటికి వచ్చేయమంటాను. ఇంతే"

"క్లాసులో మా ముఖాలు చూచి నవ్వుతూంటారు వాళ్ళు."

"వాళ్ళ ముఖం మీరు చూడడం దేనికీ, తలవంచుకొని పాఠాలు వింటూండక."

"అయితే చెప్పేప్పుడు మాస్టరు ముఖమైనా చూడకుండా ఎల్లా ఉండడం నాన్నా?"

"అకారనిశ్చలత, ఏకాగ్రత, మహామహా యోగులు ఆ యేకాగ్రతతో నే ముక్తిపొందారమ్మా."

"నువ్వేదో వేదాంతం మాట్లాడుతావు. దినదినగండం నూర్యేళ్ళ ఆయుస్సులా ఉంది మాకు కాలేజీకి పోవడమంటే"

"అయితే నా పిచ్చమ్మా. అందరూ బి. ఏ. లు పాసయ్యే బతుకుతున్నారా? అయినా నువ్వాడపిల్లవు. రేపో మాపో ఓయింటికి పోవాల్సినదానవు. అయినా ఎవరి మీదా గోడలమీద రాసింది. నీపేరేనా?"

"ఇంకా నాదాకా రాలేదులే. అదుగో ఆ కమలఉందే, దాని పేరు."

"ఓస్ అదా. సరిసర్లే. అలా చెప్పు. వాళ్ళూ మా చేరాస్తూంటారు. మీ ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నాడు?"

"ఆయన పాపం పొద్దుటే ఓ బక్కెట్టు నిండా సున్నం నీళ్ళుంచి, రోజూ ఓ సారి గోడలమీద ఉన్నవన్నీ తుడిచేయమని తోటీకి చెప్పాడు. వాడు కూడా అన్నీ తుడవడు నాన్నా. ఏదో ఓమూల అట్టిపెడతాడు. పైగా వాడికి మగపిల్లలంతా బీడీలకు డబ్బిచ్చి, అన్నీ తుడవద్దని చెబుతారట కూడా."

"వాడూ ఒక కూలిగా మరి! పిల్లా జెల్లా ఉన్నారేమో. అయినా ఇటు కాలేజీలోనూ అటు ప్రిన్సిపాలు ఇంట్లోనూ రెండు చోట్లా నౌకరీ చేయాలంటే వాడికీ కష్టమే."

"నేను పేపర్లో రాస్తాను నాన్నా! యిల్లా మగపిల్లలంతా గోడమీదా ఆడపిల్లలు కూచునే బెంచిలమీదా నిక్ నేమ్సు పెట్టి నానాగోడవా చేస్తున్నారనీ."

"రాయమ్మా రాయి. ఆ పేపరువాళ్ళు అన్ని కాలేజీలనుంచీ యిల్లాంటి వార్తలే వస్తున్నాయి. దీన్ని కవుడే ఆపు చెయ్యాలి అని సమాధానం ఇస్తారు. నిన్ను రేపట్నుంచీ ఆ మగపిల్లలంతా దుయ్యబడతారు. సరేనా?"

ఇంతలోకే మా అమ్మ భోజనానికి పిలిచింది. వాకిట్లో రిక్షావాడు కాచుక్కూచున్నాడు. అయినా మా నాన్న దదో ధోరణి. ఎంత ఎమ్మే చదివినా పూర్వకాలపు చాదస్తం ఆయనలో జీర్ణించుకుని పోయింది. ఇల్లాగే ఆలోచించుకుంటూ గబగబా రెండు మెతుకులు కొరికి టిఫిన్ కారియర్ లో కొస్త పెట్టుకొని "ఏం రాస్తారో మళ్ళీ గోడలమీద ఇవ్వేళ" అని బిక్కుబిక్కుమనుకుంటూ రిక్షా యెక్కాను.

అసలీ మగపిల్లలంతా పాఠాలు వినరు. ఏ మేష్టారొస్తే ఆయన్ని ఏడిపిస్తారు. పిల్లి కూతలు. ఈలలు క్లాసులో వినేవాళ్ళనుకూడా వివనీయరు ఇక తెలుగు క్లాసు వచ్చిందంటే చావాలిసిందే. మరీ మా మేడం క్లాసువచ్చిందంటే రామరామ ఇక చెప్పక్కర్లే. ఆవిడంటే మరీ చులకన మా పిల్లలకు. అసలు ఆమె ఏభై యేళ్ళొచ్చిన మనిషైనా, సినిమా సాగుంలా బొట్టు దిద్దుతుంది. గడ్డం క్రింద నల్లటి మచ్చ కాటుకతో పెట్టుకుంటుంది. ఆ తెల్లజుట్టు చెవుల మధ్యనించీ దూగుస్తుంది ఇక యేమన్నా శృంగారం కాస్త వచ్చిందంటే అదో పచ్చి బూతుకింద చేసి. ముందుగా తానే సిగ్గుపడి, పైటా అదీ సరుకుని ఆ పద్యం చెప్పడం దాటేస్తుంది. దీంతో మగపిల్లలంతా బెంచీలు కొట్టడం, అరవడం, ప్రిన్సిపాలు రావడం—యిల్లా కిష్కింధా కాండలా వుంటుందావిడ క్లాసు.

మా కమలమ్మాత్రం ఏం చేసింది పాపం. అది కొంచెం ముందడుగు వేస్తుంది. ఏదైనా ఫంక్షన్ వచ్చిందంటే డాన్సు చేస్తానంటుంది. పాడతానంటుంది. పైగా మగపిల్లలతో మాట్లాడ్డానికీ, మేష్టర్లతో మాట్లాడ్డానికీ, దానికి వెరుపూ బెరుకూ లేదు. ఇంతే పాపం. అయితే దానిమీద చిలవలూ, పలవలూ కథలు అల్లుతారు. దానికి పెట్టిన మారుపేర్లు విష్ణుసహస్రనామాలకంటే కూడా ఎక్కువ. అయినా యీ మగపిల్లలకు ఎల్లా తోస్తాయో ఆ పేర్లు. 'డన్లప్ పిల్లో' ఏమిటో వాళ్ళ పిండాకూడు. ఎక్కడైనా మనిషికీ మోటారు బైకుకీ పోలిక వుంటుందీ? ఏ కాళిదాసైనా ఇలాంటి ఉపమానాలు చెప్పాడూ? అది కాఫీ హోటలుకి ఒక్కతే పోతుందట. వాళ్ళ కారుమీద ఎక్కడికి పడితే అక్కడికి దాని యిష్టం వచ్చినట్లు పోతుందట. రాత్రిళ్ళు బస్సుల దగ్గర తిరుగుతూండట. సెకండ్ షో సినిమాకు అది ఒక్కతే పోతుందట. యివి దాన్ని గురించి కథలూ ఉపకథలూను

మా క్లాసులో బాబు అని ఓ పిల్లాడున్నాడు. వాడు అస్తమానం దీన్నీ మిగిలిన ఆడపిల్లలనీ కాస్త ఎక్కువగా ఏడిపిస్తూంటాడు. అయితే పైకి కన్పించడు. కాస్త డబ్బున్నవాడు పోకిరీలా. మా రుక్కులు పాపం బాగా నెమస్తవి. కాపీ కొడతారంటారు. అసలా గోడలమీద రాయించేవన్నీ వీడే చేశాడనీ కూడా మా అనుమానం.

అయినా మా ఆడపిల్లల్లోకూడా కొంత ఉంది నిజం చెప్పాలంటే. వాతావరణానికి తగినట్లు నడుచుకోరు. ఆ నవాబుగారి పిల్లలు బురఖాల్లాంటి డ్రెస్సులు వేసుకుంటారు. మణికట్లదాకా చేతులున్న జాకెట్లూ పంజాబీవాళ్ళలా అకట్లూ మహా వికారంగా ఉంటుంది. ఐశ్వర్యం అధికారం ఉంటే ఉండగాని, చీకటి పడేదాకా ఏ మగపిల్లాడితోనో గేమ్సురూములో ఏదోటి ఆడుతూంటారు. ఇల్లా ఆడపిల్లలు ఉంటేనే మగపిల్లలు చులకనచేసి మరింత అంటూంటారు. అందరికంటె మా కమలను మరీ వేళాకోళం చేస్తుంటారు. దానింటికీ మా కాలేజీకి అయిదు మైళ్ళ దూరం. మరి కాఫీహోటలుకు పోక మాడుతుందా బస్సులదగ్గరా అక్కడా రాత్రిళ్లు తిరిగితే వాళ్ళ నాన్న వాళ్ళూ ఊరుకుంటారా. వయస్సొచ్చిన పిల్లను ఏతల్లీ తండ్రీ అల్లా వదిలేస్తారు? అందులో కాస్త డబ్బూ అదీ ఉన్న కుటుంబంలోది కమల.

ఇల్లా ఆలోచించుకుంటూ రిక్షాలో కాలేజీకి పోతున్నాను. నాముందు జట్కాలో రాజమ్మ, సూర్యకాంతం వాళ్ళు పోతున్నారు. వెనకాలనుంచీ సైకిళ్ళమీద రివ్వు రివ్వున స్టూడెంట్లు, లెక్చరర్లూ వస్తున్నారు. కొంతమంది నా రిక్షాను అనుకునీ, దానికంటె ముందుగా నా సైకిళ్ళు తొక్కుతున్నారు 'డీకొంటే ఏమో భగవంతుడా, పట్టపగలు రోడ్డుమీద పడిపోతానేమో' అని ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని పోతున్నాను. అయినా ఊరికీ కాలేజీకి మూడు మైళ్ళమిటి? ఎక్కడో అడవిలో ఉన్నట్లు ఉంది మా ఊళ్ళో కాలేజీ.

వచ్చేసింది కాలేజీ యింతట్లోకే. సరిగ్గా ప్రిన్సిపాలు కారు ముందు ఆగింది రిక్షా. ప్రిన్సిపాలు వచ్చేశాడు అప్పుడే ఆయన కారుమీద. ఆయనీమధ్య ఓ ఫోర్డుహాండు కారు కొన్నాడులెండి మహా చవగ్గా. అది కదిలిందా ఆపేందుకు నరమానవుల తరంగాదు. కదలకుంటే మా కాలేజీ బంట్రోతుల పటాలం అయినా, ఆయన పిల్లలూ, ఇంతమంది తోసినా కదలదు. పాపం ఆయన ఆ డొక్కునే నమ్ముకొని వస్తూంటాడు కాలేజీకి. అయితే ఇవ్వేళ ముందుగానే వచ్చాడంటే అది బొగ పెట్టకుండా కదిలిందన్నమాట.

రిక్షాదిగి పోర్టికోలోకి పోయ్యాను. గుంపులు గుంపులుగా కాలేజీ పిల్లలంతా ఏవో కార్డులు యిటూ అటూ తిప్పిచూస్తున్నారు. మా ప్రిన్సిపాలూ, మేమం అందునా ఉన్నారు. ఈ హడావుడిచూసి అల్లాగే మళ్ళీ వెనక్కి మా రిక్షావాడి దగ్గరకు పోయ్యాను. ఓ పిల్లాడు పరుగెత్తుకుంటూ వచ్చి 'ఇదుగోనండీ కమలగారూ! మీ యిన్విటేషన్' అని ఓ కార్డు నా చేతులో ఉండే పుస్తకాలమీద పెట్టాడు జంకూ గొంకూ లేకుండా. ఇల్లాగే మిగిలిన ఆడపిల్లలకూ కార్డులిచ్చాడు తలోటి.

నేనిక రిక్షాలోకూచుని ఒళ్ళు చెమటలు పోస్తుంటే ఇంటిముఖం పట్టాను. ఆ కార్డు చదవడానికి కళ్ళు చీకట్లుకమ్మి, మొదట అక్షరాలేమీ కన్పించలేదు. మెల్లిగా త్రోవలో చదువుకున్నాను.

ఆహ్వానం! కమలా బాబూరావుల వివాహం. 'తిరుపతి కొండమీద' అని ఏదో తేదీ వేసిఉంది. కింద ఎవ్వరిపేరూ లేదు.

మా క్లాసు పిల్లాడు బాబు ఎంతపని చేశాడు. తనకూ కమలకూ పెళ్ళని యిల్లా కార్డులు కొట్టించి దాని పేరు పాడుచేశాడు. అయినా యివ్వేళ కమల కన్పించనేలేదు కాలేజీకి రాలేదెందుకనో, దానికీ విషయం ముందే తెలిసి మానేసి ఉంటుంది, అనుకుంటూ మధ్య మధ్య వచ్చే కన్నీళ్ళను తుడుచుకుంటూ ఇల్లు చేరుకున్నాను. గుమ్మంలోనే మా అమ్మ కూచునిఉంది. "ఏమమ్మా, ఇవ్వేళ కాలేజీ సెలవా? ఏం ముఖం అల్లా ఉందేమే, అని అంటున్నది మా అమ్మ. ఒట్టి వెర్రిబాగులది. తెల్లవన్నీ పాలు నల్లనివన్నీ నీళ్లూ అనుకునేరకం మా అమ్మ. నేనేమీ సమాధానం చెప్పకుండా నా గదిలోకిపోయి అల్లాగే కుర్చీలో కూలబడ్డాను.

మా అమ్మ నా వెనకాలే వచ్చి "ఏమే మాట్లాడవు. ఒంట్లో బాగులేదా. ఉండు కాస్త ఎర్రనీళ్ళు తీస్తాను," అని లోపలికి పోయింది. తల్లిప్రేమ అల్లాంటిదే. మరి పిల్లలు ఇల్లా గోడలమీద పేర్లు వ్రాయించుకుంటూ అప్రతిష పాలవుతున్నారు, అని వెంట వెంటనే ఏవేవో ఆలోచనలు తోసుకొస్తున్నవి నాకు. మరి కమలనుమాత్రం వాళ్ళమ్మ యింత ప్రేమతోటే చూసుకోదూ. అది మరి మా అందరితోటి బాగానే ఉంటుంది. ఎందుకో అందరికంటే దాని పేరు మరీ వీధికెక్కుతున్నది. అయినా దాన్ని గురించి అనుకునేవన్నీ గాలికబుర్లే అని ఒకొక్కప్పుడనిపిస్తుంది.

మా నాన్న వచ్చాడింతలోకే. మా అమ్మ ఎదురువచ్చి "పిల్లకేమీ ఒంట్లో బాగుండడంలేదు. కాస్త శింధియ్యాగారి దగ్గర మందు తీసుకురండీ" అంటూ ఎఱ్ఱనీళ్ళు పట్టుకొచ్చి నా చుట్టూ తిప్పి మెటికలు విరిచి, గొందు మధ్యగా అందరూ నడిచేచోట పారబోసి వచ్చింది.

మా నాన్న నా దగ్గరకు వచ్చి "ఏం, ఎల్లా ఉందమ్మా. పొద్దుట చెప్పావుకాదేం," అన్నాడు.

"నాకు రోగమూ లేదు. రొప్పూ లేదు






అయిదుయేండ్లయినా అరువది యేండ్లయినా మీవెంట్రుకలు నల్లగా, ఒత్తుగా నిగనిగలాడుచుండగలవు. ఏవయసులోనైనా వెంట్రుకలు రాలకుండుటకు, నెరియకుండుటకు ఒకేఒక సాధనం_కేశవర్ధని, అందుచేత నేటినుండే "కేశవర్ధని" వాడుటకు మొదలుపెట్టండి.

## కేశవర్దని షాంపూ

వెంట్రుకలను శుభ్రముగా, సువాసనగా నుంచును.

## అంజన్ (కాటుక)

కంటికి కాంతి, చలువ, అందము యిచ్చును.


# కేశవర్ధని ప్రొడక్టున్

క్రాస్‌కట్ రోడ్ : : కోయంబత్తూరు

**PAKCO ప్యాకో** స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్ట్రు-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

# అపోహ

నాన్నా. నేనా కాలేజీకి పోను రేపట్నుంచీ"

"పోనీలే మానేయమ్మా. ఒంట్లో బాగు లేకపోతే. 'శరీరమాద్యంఖలు ధర్మసాధనం' అన్నారుగదా పెద్దలు."

"మీరేవో శాస్త్రాలు చదువుతారు కొంప మునుగుతూంటే."

"ఏం అంత ప్రమాద మేమిటమ్మా"

"ఇదుగో చూడు నాన్నా" అని నా పుస్తకంలో దాచిన వివాహపత్రిక మా నాన్న కిచ్చాను.

ఆయన చదివి "ఓస్ ఇంతేనా. ఆడపిల్లకు పెళ్ళికాదుటమ్మా? నే నాలోచిస్తున్న సంబంధం కుదిరితే నీకుమాత్రం వివాహం కాదూ."

"అయ్యో అదికాదు నాన్నా, మా కాలేజీలో రౌడీపిల్లాడు బాబు అని ఉన్నాడే వాడు నాన్నా యిదంతా చేసింది. వాడు బహుతుంటరి. ఆ కమలను ముప్పతిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్ళు త్రాగిస్తున్నాడు రోజూ. అసలు గోడలమీదంతా రాయించేది వాడే నాన్నా."

"అయితే వాడే, యీ కొర్దులు సృష్టించాడంటావు."

"కాకపోతే. మరి కమల తనకు పెళ్ళని ఒక్కసారికూడా మాతో చెప్పలేదు."

"ముందుగానే చెప్పతారేమిటమ్మా నాకుపెళ్లి నాకు పెళ్ళని. అందులో ఆడపిల్లలు. నీ వివాహంకోసం మేం చేసే ప్రయత్నాలన్నీ నీవు నీ క్లాసుమేట్సుతో చెప్తున్నావా. ఆడపిల్లలకు ఇల్లాంటి వాటిల్లో సహజంగా సిగ్గు ఉంటుంది. నే చెప్పాలా మగాణ్ణి."

"అది కాదు నాన్నా. అంత త్వరగా యీ కొర్దు లేమిటని?"

"మరి కల్యాణంఘడియ ఆగుతుందటమ్మా"

"కాదు నాన్నా ఆ బాబే చేశాడు. పాపం కమల కాలేజీకే రాలేదు ఇవ్వేళ."

"ఎందుకొస్తుందే దాని పెళ్ళయితే. మీకంతా ఒట్టి అపోహ గాని."

ఇంతలో రాజమ్మ వాళ్ళంతా వచ్చారు_మా యింటికి. "ఏమిటోయ్ అంత భయపడి ఆ రిక్షామీదే యింటికి పారిపోయొచ్చావ్" అంటూ నాచుట్టూ మూగారు.

"ఏమిటో ఆడదానికి అప్రతిష్ఠ వచ్చాక యింకేముందే. అసలీకాలం కాలేజీలే యిల్లా ఉన్నవి. ఏం జరిగిందోయి తరవాత కాలేజీలో."

"ప్రిన్సిపాలుకి చాలాకోపం వచ్చింది. ఆ బాబూని పిలిచి లెక్చరర్లముందు నానా తిట్లూ తిట్టాడు. వాడు నేనేం యెరగను సార్, అని ధీమాగా అన్నాడు. సస్పెండు

(47వ పేజి చూడండి)

## ★ అపోహ ★

(26 వ పేజీ తరువాయి)

చేస్తానని భయపెట్టాడు. 'తప్పు లేంది ఎల్లా చేస్తారు సార్. నేను గవర్నమెంటుకి అప్పీలు చేస్తా'నని వాడు వదుకూ బెరుకూ లేకుండా అందరిముందూ ప్రిన్సిపాలు నెదిరించి మాట్లాడాడు. కాలేజీ అంతా ఒకటే గోల. ఇంతలోకే ఆఖరి అవర్ క్లాసులు లేవని నోటీసు వచ్చింది. మేం వచ్చేశాం."

"ఏమిటో నే నే కాలేజీ మానేస్తానే," అంటూ వాళ్ళకు తలో కప్పూ కాఫీ పోసి పంపాను.

రాత్రి ఏవేవో ఆలోచనలు. బాగా నిద్ర పట్టలేదు. అస్తమానం కమలే కళ్ళముందు కన్పించింది. తెల్లారింది. మా అమ్మ నేను కాలేజీకి మామూలుగా పోతాననే పాపం వంటచేస్తున్నది. మెల్లిగా తొమ్మిదికొట్టింది గడియారం. 'రిక్షావాడొచ్చాడా అమ్మా' అని మా నాన్న రేడియో రూములోనుంచి కేకేశాడు. నేను పోదలిస్తేగా కాలేజీకి. పైగా ఎకనమిక్స్ వీక్లీ టెస్ట్ కూడా.

ఇంతలోకే ఓ కారొచ్చి మాయింటిముందాగింది. ఎవరు చెప్మా. మా నాన్నకోసం ఎవరైనా వచ్చారేమో అని కిటికీలోంచి చూస్తున్నాను.

కమల దిగింది కారులోంచి. ముఖాన కల్యాణం బొట్టూ, రోజ్ కలర్ బెంగుళూరి సిల్కు చీర. అదే కలర్ లో ముత్యాలు కొసన కుట్టిన జాకెట్టూ, మెళ్ళో రవ్వల గొలుసూ, అచ్చు పెళ్ళికూతురులా ఉంది. ఆ జడకుచ్చులు ముందుకు వేసుకుంటూ, వెండి కుంకుమబరిణె చేతిలో పట్టుకొని, ఇంట్లోకి వచ్చింది. వెనకాలే వాళ్ళ నాయన చేతికర్ర పట్టుకొని మా నాన్న గదిలో కెళ్ళాడు.

కమలను చూచీ చూడగానే అల్లాగే కౌగలించుకున్నాను, దాని ముత్యాల జాకెట్టు నలిగిపోతుందనే జ్ఞానం లేకుండానే. కళ్ళ నీళ్లు కారుతున్నవి.

"ఏమిటోయ్, రమా యిదంతా" అని కమల చలించకుండా అంది నా ముఖం పైకెత్తుతూ.

"నీకు తెలీదే కమలా యింకా. ఇదిగో చూడు" అని ఆ కార్డు దానికి చూపించాను.

కమల చలించకుండా చిరునవ్వునవ్వుతూ దాని హాండ్ బ్యాగ్ లోనుంచీ ఓ ఫోటో తీసి చూపించింది.

మనిషి బాగున్నాడు. నూనూగు మీసం, పైకి దువ్విన క్రాపూ. చేతిలో టెన్నిసు రాకెట్టూ, సన్నగా, పొడుగ్గా ఉన్నాడు.

"ఎవరే కమలా?"

"మా బావ."

"అంటే?"

ఇంతలోనే మా నాన్నా, కమల నాన్నా నా గదిలోకి వచ్చారు. "చూశావా అమ్మా, కార్డే కాకుండా స్వయంగా కొత్త పెళ్ళికూతురూ, వాళ్ళ నాన్నా వచ్చారు మనలను వివాహానికి ఆహ్వానించేందుకు. ఇప్పటికైనా నీ అపోహ తొలగిందా?" అని మా నాన్న అన్నాడు.

"రమా! నీవూ కమలా ఓ కారులోనే రావాలి చదువుపోయిందనుకోకుండా" అని కమల తండ్రి మాధవరావుగారన్నారు.

"రమ రానిదే, నేను బావను పెళ్ళాడుతాననుకున్నావా నాన్నా?" అని కమల నా చెయ్యి పట్టుకుంది.

కమల నాకూ మా అమ్మకూ బొట్టుపెట్టి తప్పక పెళ్ళికి రావాలని చేతిలో చెయ్యి వేయించుకొనిపోయింది. పెళ్ళికొడుకు పేరు బాబూరావని తెలుసుకుని మా కాలేజీలో బాబూరావుపై నా అపోహకు సిగ్గుపడ్డాను.

"చూశావా అమ్మా. నిజానికి కింవదంతికి ఎంత భేదం ఉన్నదో" అని మానాన్న చిరునవ్వుతో అన్నాడు. ★

## ★ అన్వేషణ ★

(30- వ పేజీ తరువాయి)

విజయ లేకపోయినా, తనభుక్తికి లోటు రాకుండా రాణికి ఉద్యోగం దొరకడం, ఆమె తనతోనే ఉంటానని వాగ్దానం చెయ్యడం మరియమ్మకు మనస్సులో కొంత సంతృప్తి కలిగించింది. రాణికి తనజీవితం పూర్తిగా తెలియజేసితే ఆమె మనస్సు మార్చుకుని తనకు దూరమై పోగలదేమోననే భయం మరియమ్మను పీడించసాగింది. అయినా రాణిమనస్తత్వం పూర్తిగా గ్రహించకుండా జీవితపద్ధతిగూర్చి తాను సలహాలు గూడ యివ్వడం శ్రేయస్కరంగా కనిపించలేదు, ఆమెకు. పరిస్థితి జాగ్రత్తగా పరిశీలించి, రాణి మనస్సును వశపర్చుకుని, తన ప్రణాళికలు క్రమంగా అమలుపరుచుకోవాలనే సహజబుద్ధి పొగొట్టుకోలేకపోయింది మరియమ్మ.

విజయ ఎవరితోనా లేచిపోవడంతో ఆగ్రహంలో సంపాదనపరురాలిగా, ఒక హోదాతో తానే పెద్ద అయినట్లు స్థిరమయింది రాణికి. తనమీద భుక్తికి ఆధారపడిన మరియమ్మను తల్లిగానే ఒక స్థానం యిచ్చి, ఒక కుటుంబస్థాయి కలిగించుకుని, కుటుంబ సంప్రదాయాల విలువలపై మక్కువ చూపే సంఘంతో మంచి చేసుకుని ఒక నిర్ణీత ప్రణాళికతో జీవితాన్ని ఒక ఉన్నత పదవిలోకి తీసుకుపోవాలన్న కోరిక రాణిని ప్రబలంగా ఆవేశించింది. జీవితంలోని ప్రథమపాదంలోనే ఉద్రేకాల తెలివితక్కువతో జరిగిన సంఘటనలు జీవితాన్ని ప్రమాదకరంగా మార్చినా, ప్రమాదాలు ఎదుర్కొనవలసిన ధైర్య సాహసాలు కూడా ప్రతినిమిషం హృదయంలో ప్రజ్వలింపచెయ్యడం భావిజీవితంలో ఏలక్ష్య సాధనకైనా ప్రాతిపదికగా ఉపయోగించగలదని రాణి సంతోషించింది.

మరియమ్మ ఆలోచనలు, రాణి ఆశలు విభిన్నదృక్పథాలతో వారి మనస్సుల్లో మెలిగాయి. ఏసుప్రభువు బొమ్మ నిలుచున్న గుండ్రని టేబిలు మీద వెలుగుతున్న క్రొవ్వొత్తి, గాలిలో ఊగుతూ, చీకటిలో వెలుగుతూ, క్రమకు క్రుంగుతూ, పరిమితమైన వాతావరణంలో తన్ను నమ్మకుని, యిల్లు అప్పగించి, నిదురించే వ్యక్తులకు రక్షణగా నిలుచుని, తన విధ్యుక్తధర్మం నిర్వహించసాగింది.

(ఇంకా వుంది)

